

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 14 ఆగస్టు 2026 పేజీలు : 04

# హంద్రీనీవా, హెచ్.ఎల్.సి నీళ్లపైనే అందరి కన్ను



తుంగభద్ర జలాశయం (ఫైల్ ఫోటో)

- ❖ వర్షాభావ పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తలు
- ❖ హెచ్.ఎల్.సి, హంద్రీ నీవా నీటిని సాగునీటికి వాడొద్దని అధికారుల ఆదేశం
- ❖ ప్రత్యేక బృందాలతో కాలవ గట్లపై నిఘా
- ❖ హంద్రీనీవా నీటిని జీడిపల్లి రిజర్వాయర్కు తరలింపు
- ❖ హెచ్ ఎల్ సి నీటిని పీఏబీఆర్ కు తరలింపు
- ❖ రాబోయే కాలంలో సాగునీటికి ఇస్తారని రైతులు ఎదురుచూపులు

**అనంతపురం, ఆగస్టు 13, (ప్రభాతవార్త బ్యూరో)**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితులు తీవ్రం కావడం తో చెరువులు నీరు లేక వెలవెలబోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. గార్లదిన్నె మండలం ముకుందాపురం లాంటి పలు గ్రామాల్లో పండ్ల తోటలను బతికించుకునేందుకు ట్రాక్టర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. ఎలినినో ప్రభావం దేశవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉన్నప్పటికీ అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో ఆ ప్రభావం ఇంకా ఎక్కువ కనిపిస్తోంది. మూడు, నాలుగు దశాబ్దాలుగా కరువు పరిస్థితులు ప్రతి ఏటా కరాల నృత్యం చేస్తున్నడంతో ఆర్థిక ఇబ్బందులతో రైతు కుటుంబాలు నలిగిపోయాయి. ప్రతి మూడేళ్లలో రెండేళ్లు కరువులు వచ్చేటివి. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు పరిస్థితులను గుర్తించి కరువు నివారణకు ఎన్నో పథకాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఒక్కగానొక్క నీటి నీటి వనరు అయినా తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే హెచ్.ఎల్.సి కెనాల్ మాత్రమే ఉండేది. హెచ్ఎల్సీ కెనాల్ వల్ల కొద్ది ప్రాంతంలో సాగునీటికి వాడుతూ వచ్చిన ఎక్కువగా ప్రజలు దాహార్తిని తీర్చే మంచినీటి పథకాల కు ఆ నీటిని వాడేవారు. అయితే ఒక దశాబ్దపు కాలం నుంచి ఏడాదికి ఏడాది ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల జీవితాలు మెరుగైతూ వచ్చాయి. దీనికి కారణం హెచ్ ఎల్ సి నీటితోపాటు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి నీరు రావడమే కారణం.. హంద్రీనీవా నీరు సాగునీటికి వినియోగించలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ చెరువులకు హంద్రీ నీవా, హెచ్.ఎల్.సి నీటిని నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరగడం తో రైతులు మంచి దిగుబడులు తీసుకొస్తూ వచ్చారు. గత కొన్ని నీళ్లగా మంచి వర్షాలు రావడం, దీనికి అదనంగా హెచ్.ఎల్.సి , హంద్రీ నీవా నీరు తోడు కావడంతో వివిధ పండ్ల తోటలతో పాటు వాణిజ్య పంటలను కూడా పండించి రైతులు మంచి ఆదాయాన్ని పొందుతూ వచ్చారు.. అయితే ఈ ఏడాది అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రైతుల పరిస్థితులు దయనీయంగా మారాయి. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు ఆదుకునేందుకు వర్షాధారిత పంటలు బీమాను పగడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ఆ మేరకు రైతులు ప్రీమియం చెల్లించారు. అన్ని పంటలకు ప్రీమియం కట్టించుకోలేదని కొన్ని వర్గాల రైతులలో అసంతృప్తి ఉన్నప్పటికీ ఎక్కువ మంది రైతులు ప్రీమియం చెల్లించారని అభిప్రాయం ఉంది. పంట నష్టపోతే పరిహారం వస్తుందని రైతులు ఆశతో ప్రీమియం చెల్లించిన వారు కూడా ఉన్నారు. అయినప్పటికీ వర్షం పైన, హెచ్ ఎల్ సి, హంద్రీ నీవా నీటి పైన రైతులు ఆశపెట్టుకున్నారు.. ఇన్నాళ్లు రాయదుర్గం నియోజకవర్గం లో కనేకల్లు, బొమ్మనహాళ్ ప్రాంతంలో హెచ్ ఎల్ సి నీటిని పంట పొలాలకు వదిలేవారు. హంద్రీనీవా నీటిని ప్రధాన కాలవల్లో అటు ఇటు ఉన్న రైతులు మోటార్లు వేసి తమ పంట పొలాలకు వాడుకునేవారు.. హెచ్ ఎల్ సి కెనాల్ పైన కూడా కొందరు మోటార్లు వేసుకునేవారు.. అయితే ఈ సంవత్సరం వర్షపావ పరిస్థితుల వల్ల హెచ్.ఎల్.సి నీటిని, హంద్రీ నీవా నీటిని తాగునీటికే వాడుకోవాలని జిల్లా అధికారులు పదేపదేగా హెచ్చరికలు చేస్తుండడంతో ఇన్నాళ్లు సాగు నీరు పై ఆధారపడ్డ రైతులు నిరాశతో ఉన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇటీవల అధికారుల సమావేశం ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు టీములుగా ఏర్పడి కాలువల గట్లపై మోనిటరింగ్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో నీటిని సాగునీటికి రైతులు వాడకుండా >> 3



శ్రీశైలం జలాశయం (ఫైల్ ఫోటో)



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



## వార్తకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా రాస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..



కె.రమణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, కంచనగారపల్లి
ఎస్.హైదర్‌వలి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్, కొత్తపేట
రామానాయక్, టీడీపీ సీనియర్ నాయకులు, గోపాల్‌నాయక్‌తాండా
నంజప్ప, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్, పూలకుంటపల్లి
కె.మహబూబ్‌బాషా, పుట్టపర్తి మైనార్టీ కార్యదర్శి, లోకోజుపల్లి
ఉత్తప్ప, టీడీపీ సీనియర్ నాయకులు, కంచరవాండ్లపల్లి
వల్లిపి కిష్టప్ప, మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు, ఎ.కొత్తపల్లి
వేమనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు, కొత్తపేట



తిరుపాల్, టిడిపి నియోజకవర్గ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్, గాజులపల్లి
రామాంజులు, ఫీల్డ్ అసిస్టెంట్, అమడగూరు
రంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్, గాజులపల్లి
వల్లిపి రామచంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు, మామిడిమాకులపల్లి
ఎస్.శ్రీనివాసులు, జనసేనపార్టీ కో-కన్వీనర్, ఇద్దేవాండ్లపల్లి
లక్ష్మీనారాయణ, మండల మాలమహానాడు అధ్యక్షుడు, కంచరవాండ్లపల్లి
బండి శంకర్, టీడీపీ సీనియర్ నాయకులు, మారుతీపురం
వై.సాయితేజ, టీడీపీ తెలుగు యువ నాయకులు, అమడగూరు

# వర్షం కోసం రైతన్న ఎదురుచూపులు

**- వర్షాభావంతో ఎండుతున్న పొలాలు - పంటలపై పెరుగుతున్న ఆందోళన**




**శెట్టూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త**

వరుణుడు కరుణించకపోవడంతో అన్నదాతల ఆశలు ఆవిరవుతున్నాయి. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పొలాల్లో తేమ తగ్గి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన రైతులు పంటల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో వర్షపాతం లోటు పరిస్థితులు కొనసాగుతుండటంతో వ్యవసాయ రంగంపై ప్రభావం మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని అధికారులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఆకాశం వైపు ఆశగా..**

విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు వరుణుడి ముఖం చాటేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులకు వర్షాభావం మరింత భారంగా మారుతోంది. పొలాల్లో తేమ లేకపోతే మొలకెత్తిన పంటలు దెబ్బతినడంతో పాటు తిరిగి సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.

**ప్రతి నీటి చుక్కా విలువైనదే..**

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. పొలాల్లో తేమను కాపాడుకునేందుకు పంట అవశేషాలతో మల్చింగ్, నేలలో తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలి. నీటి లభ్యతను అంచనా వేసుకుని అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ కాలంలో చేతికొచ్చే, తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవడం మేలని సూచిస్తున్నారు.

**ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలి..**

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామాల వారీగా పంటల పరిస్థితిని అధికారులు పరిశీలించాలి. రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాలు, పంటల సంరక్షణపై తక్షణమే అవగాహన కల్పించాలి. పంటలు దెబ్బతింటే నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు ప్రభుత్వ సహాయం, పంటల బీమా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

**అన్నదాతకు అండగా నిలవాలి..**

వర్షాభావం కారణంగా రైతులు అప్పుల ఊబిలోకి జారకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. తాగునీరు, సాగునీరు, పశువుల మేత సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలి. వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న అన్నదాతకు ప్రభుత్వం భరోసా కల్పించాలని రైతులు కోరుతున్నారు. వర్షం ఆలస్యమైనా.. రైతు నష్టపోకుండా ముందస్తు చర్యలే శ్రేయస్కరం అని అన్నదాతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆలస్యం లేకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

**- 'ప్రజా దర్బార్'లో అధికారులను అదేశించిన మంత్రి పయ్యావుల కేశవ్**



ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌లోగల తన క్యాంపు కార్యాలయంలో మంత్రి గురువారం ప్రజా దర్బార్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వినతిపత్రాలను స్వయంగా పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్ ఆయా శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## రైతుల ప్రయోజనాల కోసం కర్షక్ యాప్

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

రైతు ప్రయోజనాల కోసం కర్షక్ యాప్‌ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని హిందూపురం రోడ్డులో ఉన్న వాయి సాబ్, సిటిజన్ కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) సాంకేతికను వినియోగిస్తూ రైతుల ప్రయోజనాల కోసం కర్షక్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కర్షక్ యాప్‌పై వ్యవసాయ అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. కర్షక్ యాప్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడం, పంటలకు వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి పంట నష్టాలను నివారించేందుకు అవసరమైన సూచనలు, పంటల దిగుబడిని పెంచే విధంగా రైతులకు శాస్త్రీయ సలహాలు అందించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ సనావుల్లా, వ్యవసాయ అధికారులు శ్రీహరి నాయక్, షాదాబ్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ పై చెప్పుతో దాడికి యత్నం

**- దాదాపు నాలుగు గంటల పాటు పాఠశాలలో గొడవ**
**- ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైన బాధిత టీచర్**
**- ఘటనను బయటకు రాకుండా గోప్యంగా ఉంచిన హెచ్‌ఎం**
**- పర్యవేక్షణను మరిచిన హెచ్‌ఎం**
**- ఇది గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరిస్థితి**
**- జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి వెళ్లిన ఘటన**




**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**

సమాజంలో టీచర్లకు చాలా గౌరవం ఉంది. కానీ అలాంటి గౌరవం ఉన్న ఒక టీచరు తాను టీచర్ అని మరిచి మరొక టీచర్‌ను కొట్టేందుకు చెప్పు ఎత్తింది. ఇతర టీచర్లు >> 3

## స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

**- మంత్రి నారా లోకేష్ తో వర్సిటీ విశేషాలు పంచుకున్న సునీత..**

**- అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఒక అద్భుతమన్న సునీత**

**రాప్తాడు ఆగస్టు 12 ప్రభాతవార్త**

అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఒక అద్భుతం అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా ఆమె బుధవారం స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇక్కడే చదివిన నేపథ్యంలో యూనివర్శిటీ విశేషాలను ఎమ్మెల్యే సునీత పంచుకున్నారు. మీరు ఎంబిఏ చదివిన ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలలో ఒకటిగా ఉన్న అమెరికా లోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించానని ఈ ఫోటోలను తమకి పంపుతున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే 3వ స్థానంలో ఉన్న ఈ యూనివర్సిటీలో మీరు చదవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా స్టాన్‌ఫోర్డ్ ఎంబిఏ ప్రోగ్రామ్, ప్రపంచవ్యాప్తంగా మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అగ్రశ్రేణిలో కొనసాగుతోందని తెలుసుకున్నానన్నారు. ఇక్కడ సీటు సాధించడం అత్యంత కఠినమైన విషయమని.. అలాంటిది మీరు ఇక్కడ చదవడం చాలా గొప్ప విషయమన్నారు. అలాగే ప్రపంచాన్ని శాసిస్తున్న అనేక దిగ్గజ కంపెనీల వ్యవస్థాపకులు ఈ విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకుల్లో ఉన్నారని, దాదాపు 21 మందికి పైగా నోబెల్ బహుమతి గ్రహీతలు ఇక్కడ చదివిన వారు ఉన్నారని తెలుసుకున్నట్లు చెప్పారు. ఇంత గొప్ప యూనివర్సిటీలో చదువుకున్నారు కాబట్టే.. మీరు రాష్ట్రానికి ఇలా అత్యుత్తమ సేవలు అందించగలుగుతున్నారన్నారు. ఈరోజు రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం, విద్యాశాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకురాగలుగుతున్నారన్నారు.



స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వద్ద ఎమ్మెల్యే పరిటాల సునీత

### గురుకుల పాఠశాలలో

# గోడ దూకి వెళ్ళిపోతున్న విద్యార్థులు

**- నెలరోజుల్లో ముగ్గురు విద్యార్థులు గోడ దూకి వెళ్లారు**
**- అపరిశుభ్రతకు నిలయంగా మారిన గురుకులం - హాస్టల్ పక్కనే మలవిసర్జనతో దుర్వాసన**




గురుకుల పాఠశాల దృశ్యం

**బ్రహ్మసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త**

ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచిత విద్య వసతి భోజనం కల్పించి విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడాలన్న ప్రభుత్వ ఉద్దేశంలో భాగంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు వరంగా ఉన్న బ్రహ్మసముద్రం గురుకుల పాఠశాలలో విద్యార్థులు గోడ దూకి వెళ్లిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి గురువారం ఒక విద్యార్థి గోడ దూకి పారిపోయిన విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించిన పాఠశాల సిబ్బంది ఒక నెలలోనే ముగ్గురు విద్యార్థులు గోడ దూకి వెళ్ళిపోతున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండటంతో విద్యార్థులు గోడ దూకి పారిపోతున్నారు సమాజంలో జరుగుతున్న ఆడపిల్లలపై అఘాయిత్యాలు నివారించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు అనిపిస్తున్నాయి ఎన్నిసార్లు విద్యార్థులు గోడ దొరికి పారిపోయిన అధికారులు ప్రభుత్వం పరిష్కారం చూపక పోగా విద్యార్థుల బాగోగులు అధికారులకు ప్రభుత్వాలకు పట్టదా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి దీనికి తోడు గురుకుల పాఠశాలలో అపరిశుభ్రత ఎక్కడకక్కడే పేరుకు పోయింది అన్న విమర్శలు వినిపిస్తున్నాయి విద్యార్థులు బస చేస్తున్న హాస్టల్ పక్కనే చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉన్న అధికారులకు >> 3



తక్కువ ఎత్తులో ఉన్న ప్రహరీ గోడ

# అక్రమార్కుల చేతుల్లోకి కోట్లాది రూపాయల విలువైన సొసైటీ స్థలం

**-ఆక్రమణలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు**
**- మామూళ్ల మత్తులో నిద్రావస్థలో ఉన్నారంటూ ఖాతాదారులు ఆరోపణలు**
**- గతంలో మార్కింగ్ చేసిన స్థలాన్ని స్వాధీనం చేసుకోని వైనం**
**- అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తాం. బిజెపి నాయకులు సోమల ప్రకాష్**



అధికారులతో చర్చిస్తున్న బిజెపి నాయకులు

**ముదిగుబ్బ, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ముదిగుబ్బ నడిబొడ్డున కోట్లాది రూపాయల విలువైన సొసైటీ స్థలం క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నసంబంధితఅధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక బిజెపి నాయకులు సోమల ప్రకాష్. మాలపాటి రామకృష్ణ అధికారులపై ధ్వజమెత్తారు. విలువైన ప్రభుత్వ సొసైటీ ఆస్తిని పరిరక్షించాల్సిన అధికారులు నిద్ర వస్తలే వివరిస్తున్నారని సొసైటీ ఖాతాదారులు స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ముదిగుబ్బ మండల కేంద్రంలో సొసైటీకి గతంలో సుమారు 2.45 ఎకరాల స్థలం ఉన్నట్లు తెలుస్తోంది అయితే ఇందులో కొంత భాగం ఇప్పటికే ఆక్రమణలకు గురి కావడంతో ప్రస్తుతం సుమారు 1.45 ఎకరాల స్థలం మాత్రమే మిగిలి ఉన్నట్లు సమాచారం. కోట్లాది రూపాయల విలువచేసే ఈ స్థలంపై కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా కన్నేసి యదేచ్ఛగా ఆక్రములకు పాల్పడుతున్నారని సొసైటీ ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ఐదు సెంట్ల స్థలంలో పక్కా భవనం ఇప్పటికే ఒక వ్యక్తి సుమారు ఐదు సెంట్లు సొసైటీ స్థలాన్ని ఆక్రమించి పక్కా భవనం నిర్మించుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు ఆ భవనం ద్వారా సంబంధిత వ్యక్తి లబ్ధి పొందుతున్నప్పటికీ సొసైటీస్థలాన్ని పరిరక్షించాల్సిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఒకసారి ఆక్రమణకు అవకాశం ఇస్తేభవిష్యత్తులో మిగిలిన స్థలం కూడా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని సొసైటీ స్థలం ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని ఖాతాదారులు పాల్గొన్నారు తాసిల్దార్ కార్యాలయానికి కూడా వినతి పత్రాలు అందించి సొసైటీ స్థలాన్ని కాపాడాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని ప్రకాష్ వాపోయారు ఫిర్యాదులు అందుతున్న అధికారులు స్పందించకపోవడంతో ఆక్రమణదారులకు మరింత ధైర్యం వస్తుందని >> 3

## ఎస్ఐఆర్ క్లెయిమ్‌లు అభ్యంతరాల కోసం ఆగస్టు 30 వరకు స్పెషల్ క్యాంపెయిన్ 4

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలి

02ATP13_02ATP13.qxd 13-08-2026 PM 10:00 Page 1



## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



**బెలుగుప్ప ఆగస్టు 13 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో గురువారం రోజున సీజనల్ వ్యాధులపై హోమియోపతి వైద్యాధికారి లక్ష్మి ప్రసన్న కుమారి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హోమియోపతి వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మాత్రలను పంపిణీ చేశారు వర్షాకాలంలో విద్యార్థులకు జ్వరాలు వస్తాయి కాబట్టి ముందస్తుగా మందు బిల్లలను పంపిణీ చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీపతి దేవేంద్రప్ప ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## రాయితీ ఎరువులు పంపిణీ




ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 13 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని భైరవనితిప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఎ సి యస్) కార్యాలయం నందు రైతులకు యూరియా మరియు డీఏపీ (డి ఎ పి) ఎరువుల పంపిణీ కార్యక్రమంను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు గారి ఆదేశాల మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్య అతితులుగా బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు సింగిల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్ మరియు జడ్పిటిసి ప్రభావతి. ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగారైతులనుద్దేశించి కన్వీనర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు సకాలంలో ప్రభుత్వ అధికారిక ధరలకే నాణ్యమైన ఎరువులను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలి
- ఎంపిడిఒ, ఎంఈఓల పిలుపు



పురవీధుల్లో జాతీయ పతాకాలతో ప్రదర్శన గావిస్తున్న దృశ్యం



హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

లేపాక్షి మండల కేంద్రంలో "హర్ ఘర్ తిరంగా" పురస్కరించుకుని ఎంపిడిఒ వాసుదేవరెడ్డి, ఎంఈఓ నాగరాజుల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి త్రివర్ణ పతాకాలతో పురవీధుల్లో నిర్వహించిన ప్రదర్శనతో పట్టణం దేశభక్తి శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకం మన జాతీయ ఐక్యతకు, సార్వభౌమత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కుళ్లాయప్ప, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా, హెచ్ఎం వివిసి గిరి, పలు శాఖల మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైల సూర్య సింహాసనమఠంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

శ్రావణమాసం సందర్భంగా పట్టణంలోని పాత గుంతకల్లులో వెలసిన శ్రీశైల సూర్య సింహాసన జగద్గురుమఠంలో గురువారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమార పండితారాధ్యస్వామి ఆధ్వర్యంలో శివునికి రుద్రాభిషేకము, బిల్వార్చన, మహామంగళహారతి, తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ శ్రావణమాసం పురస్కరించుకొని మఠంలో రోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి అమావాస్యకు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## సరికొత్త రికార్డును నెలకొల్పిన టెంకాయలు విక్రయ హక్కు వేలం..!

- 45,24,000 రూపాయలకు దక్కించుకున్న ప్రొద్దుటూరుకు చెందిన చెన్నకేశవులు
- పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో సజావుగా కొనసాగిన వేలాలు



ఆలయంలో వేలం నిర్వహిస్తున్న దృశ్యం



వేలాలు దక్కించుకున్న వారిని సత్కరించిన దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త**

టెంకాయలు విక్రయించుకొను హక్కు వేలంలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. కడప జిల్లా ప్రొద్దుటూరు చెందిన చెన్నకేశవులు అనే వ్యక్తి 45,24,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. వివరాల్లోకి వెళితే...ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బి.అక్కిరెడ్డి పర్యవేక్షణలో 2026-27 సంవత్సరానికి ఆలయంలో టెంకాయలు విక్రయించుకొను, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కులకై సీల్డ్ టెండర్‌తోపాటు బహిరంగా వేలం నిర్వహించారు. టెంకాయలు విక్రయించుకొను హక్కు వేలంలో 14 మంది డిపాజిట్లు కట్టి పాల్గొనగా 9 మంది వేలం పాట పాడారు. ఇందులో ప్రొద్దుటూరుకు చెందిన చెన్నకేశవులు 45,24,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. గత సంవత్సరం ఈ వేలం 24,80,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఆలయానికి 20,44,000 రూపాయలు అదనంగా ఆదాయం సమకూరింది. కొబ్బరి చిప్పల సేకరణ వేలంలో 13 మంది డిపాజిట్లు కట్టి పాల్గొనగా ఏడుగురు వేలం పాట పాడారు. ఈ వేలంను కూడా ప్రొద్దుటూరుకే చెందిన ప్రసాద్ 15,10,000 రూపాయలకు దక్కించుకున్నారు. గత ఏడాది ఈ వేలంపాట 6,85,000 రూపాయలకు ఖరారై ఉండగా గతం కంటే ఈ ఏడాది ఆలయానికి 8,25,000 రూపాయలు అదనంగా ఆదాయం సమకూరింది. ఈ వేలానికి సీల్డు టెండర్ ఒకటి దాఖలు కాగా బహిరంగ వేలంపాట అధికంగా ఉండటంతో దాన్నే ఖరారు చేశామని ఆలయ ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ముష్టూరు రామకృష్ణ, బొల్లినేని పద్మాక్షి, బొల్లినేని ఓబులేష్, ముష్టూరు ఎర్రిస్వామి, మంగళ నారాయణప్ప, టీడీపీ మండల కన్వీనర్ మోపిడి గోవిందు, నాయకులు ఇంద్రావతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువలో యువ రైతు గల్లంతు..!

- కాలువ నీటిని పంపింగ్‌కు ఏర్పాట్లు చేసుకొంటుండగా ప్రమాదం
- గల్లంతైన రైతు కోసం కొనసాగుతున్న గాలింపు, లభించని ఆచూకీ

**ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త**



కురుబ కిష్టపాడు ఎల్లప్ప

హంద్రీనీవా కాలువలో పారుతున్న నీటిని తన పొలానికి మళ్లించుకోవడానికి ఏర్పాట్లు చేసుకొంటూ యువరైతు కురుబ కిష్టపాడు ఎల్లప్ప (38) కాలువలో గల్లంతైన ఘటన ఉరవకొండ పట్టణంలో గురువారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని 9వ వార్డు పాతపేటకు చెందిన కిష్టపాడు ఎల్లప్పకు అన్నద మ్ముల మధ్య హంద్రీనీవా కాలువ సమీపంలో 10 ఎకరాల భూమి ఉండగా మరో 10



రైతు ఆచూకీ కోసం గాలింపులు : పోలీస్, అగ్నిమాపకశాఖ అధికారులు

ఎకరాలు కౌలుకు తీసుకొని అందులో మిరప సాగు చేస్తున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితం కాలువకు నీళ్లు రావడంతో పంటలకు మళ్లించుకోవడానికిగాను స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వెనుకగల హంద్రీనీవా కాలువలో సబ్ మెర్సిబుల్ మోటార్లు దించి దానికి సంబంధించి విద్యుత్ తీగలను ఒక గట్టు నుంచి మరొక గట్టుకు కాలువలోంచి తీసుకెళుతుండగా నీటి ఉధృతికి ఎల్లప్ప గల్లంతయ్యాడు. దీంతో అతని కోసం తోటి రైతులు, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది గాలింపు నిర్వహించినా ఫలితం లేకపోయింది. గల్లంతైన వ్యక్తికి భార్య సునీత, 12 సంవత్సరాల వయసుగల కొడుకు భార్గవ్, 10 సంవత్సరాల వయసుగల కుమార్తె స్వాతి ఉన్నారు.

## నేడు అఖండ భారత్ సంకల్ప్ ర్యాలీ

**హిందూపురం ఆగస్టు 13 ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అఖండ భారత్ సంకల్ప దివస్ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం పట్టణంలో కాగడాల ప్రదర్శనతో నిర్వహిస్తున్నట్లు సంబంధిత ప్రతినిధులు మీడియాకు తెలిపారు. చిన్న మార్కెట్ సర్కిల్లో ప్రారంభమై మెయిన్ బజార్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ చేరుకుంటుందని చెప్పారు. 1947లో మత ప్రాతిపదికన దేశాన్ని విభజించినందున ఇందుకు నిరసనగా ప్రత్యేక కార్యక్రమం జరుగుతోందని అన్నారు. హిందూ బంధువులు, అన్ని కులాలకు చెందిన వారు, యువత స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## జెండా ఎగరవేయడంలో పొరపాట్లు వద్దు

: ఎంఈవో

**రొళ్ల ఆగస్ట్ 13 ప్రభాతవార్త**

మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి2 శ్రీధర్ పలు సూచనలు చేశారు. రేపు ఆగస్టు 15న ప్రతి పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. జాతీయ జెండా ఎగరవేయడంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో ఎటువంటి పని చేయించకూడదన్నారు. కొందరు పిల్లలు పని చేయించేటప్పుడు స్వచ్ఛందంగా వచ్చి చేస్తాను అన్నప్పుడు వారిని ఉపాధ్యాయులు వారించి వారు చేయకుండా చూడాలన్నారు. అందరూ పాఠశాలకు సమయానికి అనుగుణంగా హాజరవ్వాలన్నారు. స్వాతంత్ర దినోత్సవం జరిగే కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కమిటీ ఛైర్మన్ కు, సభ్యులకు, సర్పంచ్, ఎంపీటీసీ, ఇతర సభ్యులకు తప్పకుండా సర్క్యులర్ పంపాలనీ ఆదేశాలు జారీ చేశారు.

## రీసర్వే పనులపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



భూ రీ సర్వే లో రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలంలోని గోళ్ల గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలు, పనుల పురోగతిపై సంబంధిత సర్వేయర్, రీసర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడిన జాయింట్ కలెక్టర్.. రీసర్వే పనులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ, వారిని ఒప్పించి రీసర్వే పనులను ముందుకు తీసుకెళ్తున్న తీరుపై అధికారులను ఆరా తీశారు. రీసర్వే పనులపై రైతుల నుంచి సానుకూల స్పందన రావడంతో రెవెన్యూ, సర్వే సిబ్బందిని జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఇదే విధంగా సమర్థవంతంగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.డీ. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, కళ్యాణదుర్గం తహసీల్దార్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు రొళ్ల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**రొళ్ల ఆగస్ట్ 13 ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు రొళ్ల మండల విద్యార్థులు ఎంపికయ్యారు. మండలంలోని కాకి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిలు యన్. ఉషా 9వ తరగతి, యన్. గగన 7వ తరగతి, ఆర్. గానవి 7వ తరగతిల విద్యార్థులు జిల్లా స్థాయి అండర్-17 బాస్కెట్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుబాబు తెలిపారు. ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముగ్గురు విద్యార్థినులను అభినందిస్తూ,రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే స్ఫూర్తితో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, రొళ్ల మండలానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ మధుబాబు,పి.డి.టీచర్ నందిని,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శంకర అంత్యక్రియల్లో చరణ్‌రెడ్డి నివాళులు

- పాల్గొన్న మండల వైసీపీ నాయకులు



నివాళులు అర్పిస్తున్న చరణ్‌రెడ్డి

**గోరంట్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త**

ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుకొండ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బోయ శ్రీనివాసులు సోదరుడు బోయ శంకర మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్‌రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి శంకర పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని శంకర కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వైసీపీ కన్వీనర్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, బూదిలి శ్రీనివాస్‌రెడ్డి, నార్సింపల్లి హరినాథ్‌రెడ్డిలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనిక ఉద్యోగులకు ఘన సన్మానం



మాజీ సైనిక ఉద్యోగస్తులను సత్కరిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ ప్రజలకు భద్రత కల్పిస్తున్న సైనికుల సేవలను వెలకట్టలేమని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. భారతదేశ 80వ స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మాజీ సైనిక ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య, లక్ష్మీపతి, రామమూర్తి, నాగేంద్ర, శ్రీనివాసులును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, ఆర్ఓ దాశరథి, డి.ఇ. హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ గోవిందప్ప, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 3వ రోజు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్వైజర్

**అగళి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం 3వ రోజు ముగింపు కార్యక్రమం ఆగాలి హై స్కూల్‌లో జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ.. లీలావతి మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ఉన్నత పాఠశాల జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై శిక్షణ ఇచ్చినట్లు సూపర్వైజర్ లీలావతి తెలిపారు.

## డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ

**రామగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండలంలోని పేరూరు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రోపై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఎస్ఐఐ ప్రదీప్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు లక్ష్మినారాయణరెడ్డి, షెక్షావలి, గ్రామస్థులు ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వాడటం వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించారు. అంతేకాకుండా గ్రామాలలోజరుగుతున్న చైన్స్నాచింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికలపై లైంగిక వేదింపులు క్షమించరాని నేరమన్నారు. మహిళలపై అసభ్యకరంగా మాట్లాడటం, దాడులు చేయడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో అపరిచితులు సంచరిస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బంగారు ఆభరణాలతో మగువలు ఎక్కడికైన వెళ్లితే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంటినాగన్న, నాగరాజు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు రాళ్లనంతపురం విద్యార్థిని ఎంపిక

**కంబదూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**



విద్యార్థిని భరణి

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్ష ఫలితాల్లో కంబదూరు మండలం రాళ్లనంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని భరణి ప్రతిభ కనబరిచి స్కాలర్ షిప్ కు ఎంపికైంది. ఈ విషయాన్ని పాఠశాల సిబ్బంది గురువారం మీడియాకు తెలిపారు.ఎన్ఎం ఎంఎస్ స్కాలర్ షిప్ కు రాళ్లనంతపురం పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడం కంబదూరు మండలానికి గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారులు ఉమాపతి, మదన్ మోహన్ పేర్కొన్నారు. విద్యార్థి విజయానికి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అభినందనీయమన్నారు. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి, సరైన మార్గ దర్శకత్వంతోనే ఈ ఘనత సాధ్యమైందని వారు తెలిపారు. నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకు ఏటా రూ.12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్ షిప్ అందుతుందని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలిపారు. భరణి ఎంపికపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## క్రీడా, విద్య రంగాల అభివృద్ధికి మడకశిర మరో ముందడుగు



విద్యార్థులతో క్రీడల కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

**మడకశిర టౌన్ ఆగస్టు 13 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో విద్యార్థినీ విద్యార్థులు క్రీడా, విద్యా రంగాల అభివృద్ధికి మరో ముందడుగు లో ఉండాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఆర్డిటీ సంస్థ డైరెక్టర్ మెంచొ ఫెరర్, సత్య సాయి జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు తెలిపారు. మడకశిర నియోజకవర్గం, శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో క్రీడా మరియు విద్యా రంగాల అభివృద్ధి లక్ష్యంగా ఆర్డిటి స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు,జిల్లా ఎస్పి సతీష్ కుమార్,జిల్లా శ్యామ్ ప్రసాద్, జిల్లా, ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:విసెంటే ఫెర్రర్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆర్డిటి, బార్సిలోనా ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా క్రీడలు, డిజిటల్ ఎడ్యుకేషన్, లైబ్రరీ మరియు జీవన నైపుణ్యాల అభివృద్ధికి విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందనున్నాయి అని అన్నారు. మడకశిర ప్రాంతంలోని విద్యార్థులు, యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు వారి భవిష్యత్ అభివృద్ధికి దోహదపడనుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు.ప్రజాప్రతినిధులు.ఆర్డిటి ప్రతినిధులు. విద్యార్థులు, ఉపాధ్యాయులు. స్థానిక నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాగాధంతో యువరైతు మృతి

**డి.హిరెహాళ్ ఆగస్టు 13 ప్రభాతవార్త**



సతీష్ రెడ్డి(31)

విద్యుదాఘాథం కు గురిగై యువరైతు సతీష్ రెడ్డి(31) మృతి చెందినట్లు ఎస్.ఐ. గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్.ఐ. అందించిన వివరాల మేరకు గురువారం డి.హిరెహాళ్ మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన మృతుడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండే వారని తనకు సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలం కు చేరుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. మృతుడు యువ రైతుకు గత రెండు సంవత్సరాల క్రితం మండల పరిధిలోని సోమలాపురం గ్రామానికి చెందిన నందిని తో వివాహమైందని ఎస్.ఐ. తెలిపారు. తమ పొలంలో వరి నాట్ల వేయడం కోసం తమ పక్క పొలం రైతు శంకరప్ప పొలంలో విద్యుత్తు మోటర్ ఆన్ చేయడానికి వెళ్లగ ప్రమాదవశాత్తు విద్యుత్తు మోటార్ కు అమర్చిన విద్యుత్ తీగకు మృతుడి చేయి తగిలి అక్కడికక్కడే కింద పడిపోయినట్లు ఆయన చెప్పారు. ఈ దృశ్యాన్ని గమనించిన చుట్టుపక్కల రైతులు విద్యుత్తు తీగ నుంచి తప్పించి చూడగ అప్పటికే యువరైతు మృతి చెందాడని నిర్ధారించుకుని మృతుడి తండ్రికి సమాచారం అందించినట్లు ఎస్.ఐ. తెలిపారు. యువరైతు మృతి విషయమై తన తండ్రి రామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్.ఐ.చెప్పారు. రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామ అనంతరం భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఐసిఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కొట్టు



ఉచిత శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందుకున్న దృశ్యం

**అగళి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండలం మధూడి గ్రామంలో ఐసిఎఫ్ ఫౌండేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో 30 మందికి ఉచితంగా టైలరింగ్ కుట్టుమిషన్ శిక్షణ నిర్వహించారు. వీరికి టైలరింగ్ ట్రైనింగ్ పొందినవారికి 30 మందికి సర్టిఫికెట్ ఇచ్చినారు. అధికారులు ఐసిఎఫ్ ఛైర్మెన్ విజయ్ కిషోర్, డైరెక్టర్ వన్నూర్ స్వామీ, ప్రాజెక్టు మేనేజర్ స్రవంతి, ఐసిఎఫ్ సిబ్బంది, హేమలత, భవాని, రాజకుమార్, ఎపిఎం సురేష్ సార్ సిసి మల్లికార్జున, నరసింహమూర్తి, అనిమేటర్ రాజశేఖర్, మహంతేష్, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ రాజేశ్వరి, ట్రైనింగ్ నేర్చుకున్న సభ్యురాలు పాల్గొన్నారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి ఎదగాలి

## -జిల్లా విద్యాశాఖాధికారి అయూబ్‌హుసేన్



విద్యార్థులతో మాట్లడుతున్న జిల్లా విద్యాశాఖాదికారి అయూబ్‌హుసేన్

**బుక్కరాయసముద్రం ఆగష్టు 13 ప్రభాతవార్త**

ప్రణాళిక బద్దంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి ఎదాగాలని అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి అయూబ్‌హుసేన్ అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ముందుగా ప్రార్థనలో పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవమును గురించి విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి రక్షించాలని పర్యావరణాన్ని కాపాడాలని సూసించారు.10వ తరగతి విద్యార్థులతో సమావేశమై విద్యార్తులకు ఒక లక్ష్యం పెట్టుకొని ఇప్పటి నుంచే ఆ లక్ష్యం నెరవేర్చుకోవడానికి ఆత్మవిశ్వాసంతో చదివి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని సూచనలు చేశారు.పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాలు వసుందర,ఉపాధ్యాయులు విద్యార్తులు పాల్గొన్నారు.

# మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహణ

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న దృశ్యం

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోనిమై భారత్-అనంతపురం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రతినిధి బిసాతి భరత్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాయపరెడ్డి, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా.అరవింద్ కుమార్ రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయ మారుతి, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు బి.రాము తదితరులు పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను పెంపొందించి, జాతీయ జెండాపై గౌరవాన్ని చాటేలా ప్రజలు తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఓ యువత మేలుకో

## - పిఎస్ఎఫ్-ఎఐఎస్‌పి ఆధ్వర్యంలో మత్తు వద్దు చదువే ముద్దు

## - శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**

యువత తప్పుదోవ పట్టిస్తున్న మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో " ఓ యువత మేలుకో-డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం" నినాదాలతో అనంతపురం నగరంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టూ టౌన్ సిఐ పుల్లయ్య, టూ టౌన్ ఎస్ఐ కరిష్మా, ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, ప్రముఖ డాక్టర్ ఇనామేల్ రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ రమేష్, శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ కిషోర్, పిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, ఏఐఎస్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ, మాట్లాడుతూ.. యువత దేశానికి వెన్నెముక అలాంటి విలువైన భవిష్యత్తును డ్రగ్స్ అనే మహమ్మారి నాశనం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అర్షద్, పిఎస్ఎఫ్ జిల్లా నాయకులు బోగణేష్, రియాజ్, సోహెబ్, సోహెల్, తిలోక్, తదితరులు పాల్గొన్నారు.

# హర్ గర్ తిరంగా ర్యాలీ లో పాల్గొన్న ఎంపీపీ



హర్ గర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ సునీత

**బుక్కరాయసముద్రం ఆగష్టు 13 ప్రబాతవార్త**

మండల కేంద్రంలోని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాల మేరకు గురువారం హర్‌గర్ తిరంగార్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి ముఖ్య అథితులుగా ఎంపీపీదాసరి సునీత,డిప్యూటీ ఎంపీడిఓసదాశివ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లడుతూ 150 సంవత్సరాల వందే మాతరం స్ఫూర్తితో ఈస్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ప్రతిఇంటా తిరంగా ఎగుర వేద్దాం, తిరంగా యాత్రలు ర్యాలీలు సామూహిక వందే మాతరం గానంతో జాతీయ ఐక్యతను చాటుదాం.ఈర్యాలీ మండల ప్రజాపరిషత్‌నుండి ప్రారంభమై గ్రామంలోని ఆర్‌టిసీ బస్టాండ్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎపిఓ సుజాత,పంచాయితీ కార్యదర్శి టి. పెద్దశ్రీనివాసులు, వివిద శాకల అధికారులు, టిడిపి నాయకులు పొడరాళ్ళ రవీంద్ర,బుల్లే నారాయణస్వామి, పారుశుద్ధ్యకార్మికులు తదితిరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 504 గ్రామాలలో 25,18,645 ఎకరాలలో ఫ్రీ సర్వే పూర్తి చేసాము

## జిల్లా సర్వేరు ప్రసాద్ రావు



జిల్లా సర్వేర్ ప్రసాదరావు

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 504 గ్రామాలలో 25,18,645 ఎకరాలలో రీ సర్వే చేశామని జిల్లా సర్వేర్ ప్రసాద్ రావు చెప్పారు. గత ప్రభుత్వంలో 198 గ్రామాలలో 5,88,615 గ్రామాలలో రీ సర్వే పూర్తి అయింది. ప్రస్తుత ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పైలెట్ ప్రాజెక్టు కింద 31 గ్రామాలలో 1,27,103 ఎకరాలు, అలాగే పేస్ 2 కింద 24 గ్రామాలలో 99457 ఎకరాలు. పేస్ 3లో 24 గ్రామాలలో 1,12,389 ఎకరాలు. పేస్ 4 లో 90 గ్రామాలలో 4,88,292 ఎకరాలు. పేస్ 5 లో 24 గ్రామాలలో 1,67,127 ఎకరాలు. పేస్ 6 లో భాగంగా 51 గ్రామాలలో 4,31,745 ఎకరాలు. పేస్ 7 దశలో 61 గ్రామాలలో 5,03,928 గ్రామాలలో కలిపి ఇప్పటివరకు మొత్తం 25,18,645 ఎకరాలలో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా రీ సర్వే చేశామని ఆయన అన్నారు.

# రిటైర్డ్ అయిన హోంగార్డుకు ఆర్థిక సాయం..



ఎస్పీ చేతుల మీదుగా చెక్ అందుకుంటున్న హోమ్ గార్డ్


**అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 13 ప్రభాతవార్త**

జిల్లాలో హోంగార్డుగా సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు జి.రాజశేఖర్‌కు జిల్లా ఎస్పీ జగదీష్ గురువారం ఆర్థిక సాయం అందించారు. సాటి హోంగార్డులు అండగా నిలిచారు. తోటి ఉద్యోగి పట్ల జిల్లాలోని హోంగార్డులందరూ కలిసి సేకరించిన రూ.4,93,450/ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎస్పీ చేతుల మీదుగా జి.రాజశేఖర్ కు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో కీలకమైనవి. విధి నిర్వహణలోనే కాకుండా, తోటి ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు వారందరూ కలిసికట్టుగా స్పందించి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ నిధులు జి.రాజశేఖర్ విశ్రాంత జీవితానికి వారి కుటుంబ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. హోంగార్డుల మధ్య ఉన్న ఈఐక్యత సేవాభావం అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, హోంగార్డు ఇన్‌చార్జి ఆర్ఎస్ఐ జాఫర్, సహచర హోంగార్డులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంపై డీఈఓ కు ఫిర్యాదు

## విచారణకు ఆదేశిస్తూ ఈనెల 7న ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ


**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**



ఫిర్యాదు

డి. హిరేహాల్ హెచ్ఎం కె. అబ్దుల్ మునాఫ్ , ఫిజికల్ సైన్స్ టీచర్ ఏ. నాగరాజులపై ఆ పాఠశాల పూర్వ విద్యార్థి భార్గవ్ నాయక్ జూన్ 19న జిల్లా విద్యాశాఖ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెచ్ఎం, ఫిజికల్ సైన్స్ టీచర్ విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించడం లేదని, విద్యార్థులు పాఠాలు చెప్పమని అడిగినప్పుడు వారిని తిట్టడం, టీసీలు ఇచ్చి పంపిస్తామని బెదిరిస్తున్నారన్నారు. అంతే5కాకుండా హెచ్‌ఎం ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూనే తమ కుటుంబ సభ్యులతో కలిసి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. నే ఇలా చేయడం సేవా నియమాల కు విరుద్ధమన్నారు. అదేవిధంగా తాను సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఒక ఆర్.టి.ఐ. ధరఖాస్తు సమర్పించానని, అ తరువాత హెచ్.యం నా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆర్.టి.ఐ. దరఖాస్తును వెనక్కి తీసుకోవాలి ఒత్తిడి చేశారన్నారు. అదే విషయం నాతో ఫోన్ లో మాట్లాడిన ప్పుడు కూడా అర్.టి.ఐ. కొనసాగించవద్దని , మరోసారి ఆలోచించాలిన సూచించారన్నారు. నేను ఈ పాఠశాల పూర్వ విధ్యార్థి అని, అయితే పాఠశాలలో నిర్వహించిన పరీక్షల సమయాల్లో పాఠశాలకు సంబంధం లేని ఒక వ్యక్తి (కార్ డ్రైవర్) పరీక్ష విధుల్లో పాల్గొనట్లు మరియు పరీక్ష హాలులో స్వేచ్ఛగా తిరగడానికి అనుమతించారన్నారు. పరీక్షల నిర్వహణలో అధికారిక సిబ్బంధి మాత్రమే పాల్గొన వలసిఉండగా, అనధికార వ్యక్తులను పరీక్షా విదుల్లో ఉపయోగించడల వల్ల పరీక్షల గోప్యత పారదర్శకత,నిష్పక్షపాతతపై సందేహాలు ఏర్పడుతున్నాయన్నారు.పాఠశాలలో కొన్ని ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అంశాలపై విచారణ చేయాలన్నారు. అందులో విద్యార్థుల నుండి టీసీ,సరస్వతి పూజా మరియు ఇతర అవసరాలు పేరుతో డబ్బులు వసూళ్లు చేశారని ఆరోపించారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన స్థలంలో పెట్టిన దుకాణం అద్దె ద్వార వచ్చిన మొత్తానికి సరైన లెక్కలు నిర్వహించడంలేదన్నారు. హెచ్ఎం తరగతి సమయంలో విద్యార్థులకు పాఠశాలకు సంబంధం లేని వ్యక్తిగత విషయాలు, తన ప్రేమకథ ,వ్యక్తిగత అనుభవాలను వివరించిన సందర్భాలు ఉన్నాయన్నారు. పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అనిల్ విధులకు హాజరుకాక పోయినప్పతికి ఆయనకు జీతం చెల్లించినట్లు తెలిసిందన్నారు. హెచ్‌ఎం ఒక విద్యార్థిని కాళ్ళతో కాళ్లతో తన్నిన సంఘటన జరిగినట్టు తెలిసిందన్నారు. ఆ హెచ్‌ఎం ఉద్యోగంలోకి చేరినప్పటి నుండి వివాదాస్పదంగా మారారన్నారు. దీనిపై విచారణజరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు విద్యాశాఖ అధికారి స్పందించి దీనిపై విచారణ చేసి నివేదిక అందజేయాలని గుత్తి డివైఈఓ లక్ష్మన్నను ఆదేశిస్తూ ఈనెల 7న డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ అధికారి కూడా త్వరలో విచారణ చేయనున్నారు. అయితే ఈ విచారణ పారదర్శకంగా జరుగుతుందా?, బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే.

# నేడు అనంతలో విన్సెంట్ ఫెర్రర్ రోడ్ ప్రారంభోత్సవం



ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్‌తో అన్నే ఫెర్రర్

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురము నగరంలో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న విన్సెంట్ ఫెర్రర్ రోడ్డును శుక్రవారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్మారక కమిటీ కన్వీనర్ హెచ్.నాగలింగయ్య, సాకే హరి, డా.ఏ.ఏ.నాగేంద్ర, మల్లిపల్లి నారాయణ, తోట నాగరాజు తెలిపారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్మారక కమిటీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుపాటి ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. గత 5 దశాబ్దాలుగా కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవానిరతి గురించి నేటి తరానికి తెలియజేయడంలో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రోడ్డుకు ఆయన పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆ మహనీయుడు పేరు పెట్టిన రోడ్డును నేడు ప్రారంభించడం గర్వకారణం అని తెలిపారు.

# ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి నింపాలి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపైన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి నింపేలా మై నేషన్-నేషన్ ఫస్ట్ అనే భావన ప్రతి ఇంటికీ చేరే లక్ష్యంతో 2047 లక్ష్యాల సాధనలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేస్తూ వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు.

# నేడు హర్ ఘర్ తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలి

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

80,వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14 ,వ తేదీ ఉదయం 8:00 గంటలకు అనంతపురం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించే ఖిహర్ ఘర్ తిరంగ్గా ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, పుర ప్రముఖులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, క్రీడాకారులు,విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఓ .ఆనంద్ కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు వారి కింది స్థాయి సిబ్బందికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు తెలియజేసి పలు సూచనలు సలహాలు ఇచ్చి హర్ హర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

# గ్రూపు విద్యుత్ సర్వీసుల కోసం వినూత్న సదుపాయం

## ఒకే క్లిక్‌తో అన్ని సర్వీసుల విద్యుత్ బిల్లుల చెల్లింపు

## ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త**



ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

గ్రూపు విద్యుత్ సర్వీసుల వినియోగదారుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మరో వినూత్న సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఒక ప్రకటనలో శతెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడంలో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ ద్వారా ఒకే క్లిక్‌తో ఒక వినియోగదారుడికి చెందిన పలు విద్యుత్ సర్వీసుల బిల్లులను ఒకేసారి చెల్లించే విధానాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల్లో మొదటగా ఏపీఎస్పీడీసీఎల్‌లో ఈవిధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలియజేశారు. ఇప్పటివరకు ఒకే వినియోగదారుడి పేరుతో ఉన్న పలు విద్యుత్ సర్వీసులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు ప్రతి సర్వీసును విడివిడిగా ఎంపిక చేయాల్సి వచ్చేదని తెలిపారు. దీంతో బిల్లుల చెల్లింపునకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ప్రక్రియ కొంత క్లిష్టంగా ఉండేదన్నారు. వినియోగదారుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు తెలియజేశారు. ఈసదుపాయంద్వారా తిరుమల తిరుపతి దేవస్థానములు మొబైల్ టవర్లు, పాల పరిశ్రమలు తదితర గ్రూపు విద్యుత్ సర్వీసుల వినియోగదారులు తమకు సంబంధించిన అన్నివిద్యుత్‌సర్వీసులను ఒకేలాగిన్‌లో నమోదు చేసుకోవచ్చని, అవసరమైన సర్వీసులను ఎంపిక చేసుకుని వాటికి సంబంధించిన బిల్లులను ఒకేసారి చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు డిజిటల్ చెల్లింపు విధానాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి ఏపీఎస్పీడీసీఎల్‌కు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

# హంద్రీనీవా, హెచ్.ఎల్.సి నీళ్లపైనే అందరి కన్ను

**మొదటిపేజీ తరువాయి...** చూడాలని, మంచినీటికే ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

### తుంగభద్ర, శ్రీశైలంకు ఇంకా నీరు పెరిగితేనే?

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు లేకపోయినా కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు రావడం వల్ల ఒకవైపు కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి, మరొకవైపు ఆంధ్రాలోని శ్రీశైలం జలాశయానికి నీరు భారీగా ఒక నెల కాలంలో వచ్చి చేరింది. రిజర్వాయర్లు కూడా నీటితో కటకట లాడే పరిస్థితిలో ఎగువ ప్రాంతాల్లో వచ్చిన వర్షాల వల్ల తాగునీటి ఎద్దడి తీర్చేందుకు అవకాశం ఏర్పడింది. అయితే ఇటు తుంగభద్ర కు, అటు శ్రీశైలం కు ఇంకా ఎక్కువ నీరు పై భాగం నుంచి వస్తేనే సాగునీరు, తాగునీరు అవసరాలతో పాటు విద్యుత్ ఉత్పత్తికి ఎక్కువ అవకాశాలు వస్తాయని నీటిపారుదల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గురువారం నాటికి శ్రీశైలం జలాశయంలోకి నీటి ప్రవాహం 26,939 క్యూసెక్కుల మీరు వస్తుండగా 86,951 క్యూసెక్కుల నీరు బయటికి వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టిఎంసిలకు గాను 185.56 టీఎంసీ ల నీరు నిల్వ ఉంది. రిజర్వాయరూ లో నీటిమట్టం 885 అడుగులకు గాను 879.50 అడుగులు ఎత్తువరకు నీరు ఉంది. అదేవిధంగా తుంగభద్ర డ్యామ్ పూర్తి నీటిమట్టం 1633.00 అడుగులు కాగా ప్రస్తుత మట్టం628.20 అడుగులు వరకు ఉంది. టీబీ డ్యాంలో మొత్తం నిల్వ సామర్థం 105.788 టీఎంసీలు , ప్రస్తుత నిల్వ 87.454 టీఎంసీల నీరు ఉంది. ఇటు శ్రీశైలంకు, అటు తుంగభద్ర జలాశయానికి రాబోయే కాలంలో ఎక్కువ నీరు వచ్చి చేరుతాయని రైతులు ఆశిస్తున్నారు.

# గురుకుల పాఠశాలలో గోడ దూకి వెళ్ళిపోతున్న విద్యార్థులు

**మొదటిపేజీతరువాయి...** పట్టదా హాస్టల్ పక్కనే విద్యార్థులు మలవిసర్జన చేసి హాస్టల్లోదుర్వాసనవస్తున్న అధికారులు తమకేమీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి హాస్టల్లో బాత్రూం స్లీపర్లు తక్కువగా ఉన్నందున చెత్తాచెదారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారైంది అన్న విమర్శలు వినిపిస్తున్నాయి విద్యార్థులు వడదూకి వెళ్లిపోవడంపై గురుకుల పాఠశాల టీచర్లను వివరణ కోరగా కొత్తగా వచ్చిన విద్యార్థులు ఇక్కడఉండలేక గోడదూకి పారిపోతున్నారని గోడఎత్తు తక్కువగా ఉండడంతో విద్యార్థులు గోడదూకి వెళ్ళిపోతున్నారనితెలిపారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

# టీచర్ పై చెప్పుతో దాడికి యత్నం

**మొదటిపేజీ తరువాయి...** అడ్డుకోవడం జరిగింది. అయినాకూడా నాలుగు గంటలపాటు ఘర్షణ జరిగింది. ఈ ఘటనపై బాధిత టీచర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లేందుకు సిద్ధమైనప్పటికీ హెచ్ఎం ఫోన్‌లో సర్దిచెప్పడంతో తాత్కాలి కంగా ఆగింది. హెచ్ఎం పాఠశాలపర్యవేక్షణ ను మర్చిపోవడంతోనే ఈ ఘటన జరిగింది. అనంతపురం జిల్లా నార్పల మండలం గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ టీచర్ విజయలక్ష్మి, సోషియల్ టీచర్ ఉమాదేవి పనిచేస్తున్నారు. అయితే బయాలజీ టీచర్ సోషియల్ టీచర్‌కు సంబంధించిన వ్యక్తిగత విషయాలపై అనవసరంగా ఇతరులకు చెబుతుండడంతో ప్రశ్నించింది. ఇదే విషయంపై సోమవారము పాఠశాలలో ఉదయం 10 గంటలకు స్టాఫ్ రూమ్ లో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. నువ్వు ఎస్జిటి నుండి స్కూల్ అసిస్టెంట్ అయ్యావని, నేను ర్యాంకర్ అని, నాది పెద్దకులం అనిహేళనగా మాట్లాడుతూ సోషియల్ టీచర్‌ను కొట్టేందుకు చెప్పును చేతిలో తీసుకొని కొట్టేందుకు ప్రయత్నించింది. అప్పుడు అక్కడే ఉన్న ఇతర టీచర్లు అడ్డుకున్నారు. అలా దాదాపు ఒంటిగంట వరకు వారి మధ్య గొడవ జరిగింది. తాను వ్యక్తిగత విషయాలతో బాధపడుతుంటే... తన విషయాలను ఇతరులకు చెప్పి తనను చులకన చేస్తుందని సోషల్ టీచర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తుంటే.... ఓడిలో ఉన్న హెచ్ఎం ఫోన్ చేసి తాను వచ్చిన తర్వాత మాట్లాడుతానని, పాఠశాలకు గౌరవం పోతుందని చెప్పి ఆపారు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు అవుతుంది. అయినప్పటికీ హెచ్ఎం దీనిని డీఈఓ, డిప్యూటీ డీఈఓ దృష్టికి తీసుకోకపోకుండా గోప్యంగా ఉంచడం పలు విమర్శలకు దారి తీస్తుంది.

### ఆటీచర్ మొదటినుండి వివాదాస్పదమే :

బయాలజీ టీచర్ విజయలక్ష్మి మొదటినుండి వివాదాస్పదాలకు కేరాఫ్‌గా మారారని, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలో కుడా హెచ్ఎంతో సహా టీచర్లందరితోను వివాదాలు పెట్టుకుందని అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చెబుతుండడం విశేషం.పాఠశాలకు వచ్చిన తర్వాత తరగతి గదిలో పాఠాలు చెప్పకుండా సెల్‌ఫోన్‌లో కాలక్షేపం చేస్తుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

### పాఠశాల పర్యవేక్షణను మరిచిన హెచ్ఎం:

గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గా మదన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారు. ఆయన దాదాపు రెండేళ్లకు పైగా అక్కడే పని చేస్తున్నారు. ఆయన విద్యాశాఖ నిర్వహించే పరీక్షలు, ఇతర కార్యక్రమాలు, పనులకోసం నిత్యం ఓడిపై వెళ్తుంటారు. దీంతో పాఠశాల పర్యవేక్షణను పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినపడుతున్నాయి. ఆయన పాఠశాలలోనే ఉంటే ఎలాంటి ఘటనలు జరిగేవి కావని, ఆయన ఓడిల మీద వెళ్లడంతో సోమవారము ఒకమహిళ టీచర్‌ను మరొకమహిళాటీచర్ కొట్టేందుకు చెప్పు ఎత్తడం, దాదాపు నాలుగుగంటలపాటు ఘర్షణ జరగడం లాంటి ఘటనలు జరిగాయి. కనీసం పాఠశాలలో జరిగిన ఘటనలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత హెచ్ఎంకిఉంది. కానీ హెచ్ఎంమాత్రం ఇప్పటి వరకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం. ఆహెచ్ఎం అక్కడ జాయిన్ అయిన తర్వాత ఇప్పటి వరకు ఎన్ని సార్లు ఓడిలపైవెళ్ళారో రికార్డులను పరిశీలిస్తేతెలుస్తుంది.అయితే ఈ ఘటనపై విద్యాశాఖ జిల్లాఅధికారులు స్పందించి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇకనుండి ఇలాంటిఘటనలు జరగకుండాచర్యలు తీసుకోవాలని, హెచ్ఎంను ఓడిలపై వెళ్లకుండా పాఠశాలలోనేఉండి పర్యవేక్షణచేసేలా చర్యలుతీసుకోవాలని పలువురువిద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి ఘటన:

గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు టీచర్ల మధ్య గొడవ జరిగిన ఘటన జిల్లా విద్యాశాఖ అధికారి, అనంతపురం డిప్యూటీ డీఈఓ ల దృష్టికివెళ్ళింది. పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరగకూడదు. ఈ ఘటనపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డీఈఓ తెలిపారు.

# అక్రమార్కుల చేతుల్లోకి కోట్లాది రూపాయల విలువైన సొసైటీ స్థలం

**మొదటిపేజీ తరువాయి...**ఆరోపిస్తున్నారు. గతంలో అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన సొసైటీ స్థలాన్ని గుర్తిస్తూ మార్కింగ్ కూడా వేసినట్లు తెలిపారు అయితే మార్కింగ్ చేసిన తర్వాత కూడా ఆక్రమం తొలగించి సొసైటీ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు అధికారులు చేపట్టలేదని స్థానికులు విమర్శిస్తున్నారు దీంతో మార్కింగ్ చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని అధికారులు తక్షణమే రంగంలోకి దిగే స్థలాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. మిగిలిన స్థలానికైనా రక్షణ కల్పించాలని ఇప్పటికే కొంత భూమి ఆక్రమణకు గురైన నేపథ్యంలో మిగిలి ఉన్న సుమారు 1.45 ఎకరాల సొసైటీ స్థలాన్ని తక్షణమే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ఖాతాదారులు స్థానిక బిజెపి నాయకులు కోరుతున్నారు. ఆక్రమణలను తొలగించి సొసైటీకి చెందిన భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి కబ్జాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల తీరుపై అనుమానాలు ఉన్నాయని స్థానిక నాయకులు వాపోతున్నారు కోట్లాది రూపాయలు విలువైన స్థలం ఆక్రమణకు గురవుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తం అవుతున్నాయి కొందరు అధికారులు మామూలుగా మత్తులో నిద్ర వస్తువులు ఉన్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారులు ఇవ్వాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా సొసైటీ స్థలంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ స్థలంలో విచ్చలవిడిగా హోటల్లు దుకాణాలు బంకులు వేయడం జరుగుతోందని పలుమార్లు అధికారులకు విన్నవించిన అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు ఇదే స్థలంలో సొసైటీ అధికారులు కాంప్లెక్స్ నిర్మిస్తే సుమారు లక్షల రూపాయలు సొసైటీకి ఆదాయం ఉంటుందని తెలిసిన ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యక్తులు ఆ స్థలంలో బంకులు వేయించి మామూలు దండుకోవడం కూడా జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దీనిపై అధికారులు చర్యలు తీసుకొని కాంప్లెక్స్ నిర్మించేందుకు కృషి చేయాలని అధికారులను స్థానిక నాయకులు సోమల ప్రకాష్. మాలపాటి రామకృష్ణ డిమాండ్ చేశారు

**CHANGE OF SURNAME**

I SHAIK MUZAHEENA (old name) W/O SHAIK MOHAMMAD MUSTAFA , Residency D.No: 1-2-175, ABADPET,HINDUPUR, Sri Sathya Sai District, A.P,. Changing MY SURNAME From SHAIK MUZAHEENA(old name) To **MOMIN MUZAHEENA** (new name) Hence forth I am being called as **MOMIN MUZAHEENA** (NEW NAME)FOR ALL PURPOSES

**CHANGE OF NAME**

I, SHIK SHIKSHAVALI. (Old Name) S/o. SHAIK USMAAN Residing at D.No: 6/1200/2A,BHAGYA NAGAR, GUNTAKAL-515801. ANANTAPUR, AP. I HAVE CHANGED MY NAME and DATE OF BIRTH FROM SHIK SHIKSHAVALI, 28/04/1979 TO **SHAIK SHAIKSHAVALI** & DATE OF BIRTH - **10/08/1979** FOR All PURPOSES AND FOR ALL FUTURE PURPOSES

**CHANGE OF NAME**

I DHARMAVARAM KHATIZATUL KHUBRA M/O Minor Applicant DHARMAVARAM MIZVA (Old name) residing at D.No.8-178-2, Valisab Road, KADIRI, Sri Satya Sai District, A.P. Change of my minor daughter name as DHARMAVARAM MIZVA (Old name) to **DHARMAVARAM MISBA** (New name) hence forth My minor daughter Name called as **DHARMAVARAM MISBA** D/o DHARMAVARAM SHABEER for all purposes.

వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Harijana Seshadri** S/o H Vannurappa R/o D.No. 4-96, Bodapalli, Yenumuladoddi, Kundurpi, Anantapur Dist, A.P Changed my minor child's name from BEBI to **HARIJANA NAMRUTHA** for all records purpose.

★ I, **Billiboya Anitha** W/o K Maruthi R/o D.No.8-602, Marempalli Colony, Kalyandurgam, Anantapur Dist, A.P-515761, changed my minor child's name from B BABU to **K VINITH KUMAR** for all records purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

04ATP13_04ATP13.qxd 13-08-2026 PM 10:01 Page 1



# నీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ఏర్పాటు



ఎమ్మెల్యే సొంత డబ్బుతో 10 నీటి ట్యాంకర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ ఆగస్టు 13 ప్రభాతవార్త.**

మడకశిర నియోజకవర్గం 5 మండలాలలో వేసవి ప్రారంభంలోనే నీటి సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారు. విషయం తెలుసుకున్న సత్య సాయి జిల్లా అధ్యక్షులు,టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నీటిసమస్య పరిష్కారానికి 27,00,000లక్షల రూపాయల సొంత నిధులతో సమకూర్చిన 10 మంచి నీటి ట్యాంకర్లను ఎమ్మెల్యేరాజు, మాజీఎమ్మెల్సీ గుండు మలతిప్పేస్వామి, జిల్లాకలెక్టర్ శ్యాం ప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ల చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం ఐదు మండలాలలో నీటి సమస్య తీవ్రంగా ఉండడాన్ని గుర్తించి 10 నీటి ట్యాంకర్లతో ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామ న్నారు. తాగు నీరు అవసరమైన గ్రామాలకు ఉచితంగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందజేస్తాన్నమని తెలిపారు.. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని వేసవి నుంచి గట్టెక్కాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్లిగా కార్పోరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ,ఐదు మండలాల కన్వీనర్లు, మాజీ సర్పంచ్ చంద్రప్ప, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు, మాజీ కౌన్సిలర్లు, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో బ్రాహ్మణుల అభివృద్ధికి చేయూత

## నూతన అధ్యక్షులు కొట్నూరు ఆదినారాయణరావు



ఆదినారాయణరావు

**హిందూపురం , ఆగస్టు 13 ప్రభాతవార్త**

విద్య, వైద్య, ఆర్థిక, వివాహ మొదలగు అన్ని అంశాలలో బ్రాహ్మణులకు అండగా ఉండేలా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని పట్టు పరిశ్రమ శాఖ విశ్రాంత అధికారి, హిందూపురం తాలూకా బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు కొట్నూరు జ్యోతి ఆదినారాయణరావు వెల్లడించారు. హిందూపురం అర్బన్, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బ్రాహ్మణ సంఘం పెద్దలు, కులస్తులు అందరూ ఏకగ్రీవంగా ఆదినారాయణరావును ఎన్నుకోవడం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానిక శ్రీ గాయత్రి దేవాలయంలో ఆయన మాట్లాడుతూ అందరిని సమన్వయం చేసుకుంటూ బ్రాహ్మణుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా వైద్యం చేయించుకునే స్తోమత లేక పేద బ్రాహ్మణులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని మీద ఫోకస్ చేసి ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్పించడం, సంబంధిత అధికారులను కలిసి ఆరోగ్యశ్రీ మొదలగు పథకాలు అందేలా చేస్తామన్నారు. బ్రాహ్మణ సంఘం తరపున ప్రత్యేక అంబులెన్స్ ను ఏర్పాటు చేసి రిటైర్డ్ డాక్టర్లు, వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో తెస్తామన్నారు. ప్రాథమిక చికిత్సలు చేసి తదుపరి ప్రధాన ఆస్పత్రులకు తరలిస్తామని, రూ. 5 నుంచి 10 వరకు సంఘమే ఖర్చు చేస్తుందని చెప్పారు. వారి ప్రాణాలు కాపాడడమే లక్ష్యం అన్నారు. బ్రాహ్మణుల్లో చాలా మంది స్కూల్ కు వెళ్లలేక డ్రాప్ అవుట్స్ గా మిగిలిపోతున్నారని, కూలీ పనులకు, చిన్న చిన్న దేవాలయాల్లో పూజారులుగా చేరి పూట గడవక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బడి మానేసిన పిల్లల్ని గుర్తించి ఇన్ఫోసిస్, చారిటీ సంస్థలతో మాట్లాడి సెంట్రల్ సిలబస్ పాఠశాలలో చేర్పించి చదివిస్తామని చెప్పారు. మరోవైపు సకాలంలో పెళ్లిళ్లు కాకుండా ఇబ్బందులు పడుతున్న వారికోసం హిందూపురంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణ సంఘం వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసి పెళ్లిళ్లకు మార్గం సుగమం చేస్తామన్నారు. గాయత్రీ దేవాలయం ప్రాంగణంలో దాతల సహకారంతో ఆధునిక ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని చెప్పారు. హిందువులందరూ నామమాత్రపు బాడుగతో ఇక్కడ ఫంక్షన్ లు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, చిన్న వ్యాపారులకు సున్నా వడ్డీతో రూ.25 వేల వరకు లోన్ ను సంఘం అందించి చేయూతనిస్తుందన్నారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు సంఘం కృషి చేస్తుందని చెప్పారు. ఎన్నో ఏళ్ల తర్వాత హిందూపురం ప్రాంతంలో సమర్థవంతమైన కమిటీ ఏర్పడడంతో మంచి రోజులు వచ్చాయని బ్రాహ్మణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# పుట్టపర్తిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.
- దేశభక్తి నినాదాలతో మార్మోగిన పుట్టపర్తి వీధులు

**పుట్టపర్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో గురువారం తిరంగా ర్యాలీ సత్యమ్మఆలయంనుంచి ప్రారంభమై ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ఆర్డీఓ సువర్ణ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజాబేగం,ఐసిడిఎస్‌పిడి ప్రమీల,డిఆర్‌డిఎపిడి నరసయ్యతోపాటు వివిధశాఖలకుచెందిన జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది,విద్యార్థులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీప్రారంభంనుంచి ముగింపు వరకు దేశభక్తి, జాతీయభావం ఉట్టిపడేలాసాగింది. చిన్నారులు, విద్యార్థులుచేతుల్లో జాతీయపతాకాలను పట్టుకుని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ మధ్యలో విద్యార్థులు, చిన్నారులు వందే మాతరం, భారత్ మాతాకీ జై వంటి దేశభక్తి నినాదాలతో పుట్టపర్తి ప్రధానవీధులను మార్మోగించారు. వారి ఉత్సాహం, దేశభక్తి ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ జాతీయ స్ఫూర్తిని నింపింది.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.**

ప్రతిఇంటిపై జాతీయపతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశభక్తిభావనను మరింత బలోపేతం చేయడంతో పాటు, జాతీయ జెండా పట్ల గౌరవం, జాతీయ ఐక్యత, దేశ సమగ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈకార్యక్రమంలో భాగస్వాములై జాతీయ పతాకాన్ని గౌరవంగా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు.ర్యాలీముగిసినఅనంతరం పాల్గొన్న అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు మరియు ఇతరులు కలిసి హర్ ఘర్ తిరంగా" ప్రతిజ్ఞను స్వీకరించారు. జాతీయ పతాక గౌరవాన్ని కాపాడుతూ, దేశ ఐక్యత మరియు సమగ్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూకట్టుబడిఉండాలని ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంద్వారా ప్రతిఇంటా త్రివర్ణపతాకం ప్రతి హృదయంలో దేశభక్తి" అనే సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. అధికారులు, విద్యార్థులు, చిన్నారులు సమన్వయంతో నిర్వహించిన ఈ ర్యాలీ పుట్టపర్తిలో దేశభక్తి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.

# పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ (పరిచయ కార్యక్రమం)

## - జెఎన్‌టియు రిజిస్ట్రార్‌కు ఘన సన్మానం



పరిచయ కార్యక్రమంలో సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో**

పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురంలో 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓరియెంటేషన్ (పరిచయ కార్యక్రమం) గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..సాంకేతిక విద్యలో క్రమశిక్షణతో కూడిన ప్రామాణిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, అవసరమైన సౌకర్యాలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులందరూ ఉజ్వల భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల ఛైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ.. 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కళాశాల ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు బీటెక్ విద్యను కేవలం డిగ్రీగా కాకుండా తమ భవిష్యత్‌కు బలమైన పునాదిగా భావించాలని సూచించారు. మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వవికాసంపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల యాజమాన్యం అన్నివిధాలుగాసహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కేరళమాజీ డీజీపీ శంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, ఏవో డా.మనోహర్ రెడ్డి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా.లక్ష్మినరసప్ప, అధ్యాపకులు, సిబ్బంది, 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో చేరిన నూతన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు భూములు ఇస్తామనేవారు తహశీల్దార్‌ను సంప్రదించాలి

- ఉరవకొండ పట్టణంలో ఇళ్ల స్థలాలులేని పేదలకు స్థలాలు మంజూరుకు అనువైన భూమిని గుర్తించండి
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త**

ఇళ్ల స్థలాల కోసం ప్రజలు ఎవరైనా స్వచ్ఛంధంగా వచ్చి వారి భూములను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఇవ్వడానికి ఆసక్తి ఉంటే వెంటనే మండల తహశీల్దార్‌ను సం ప్రదించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరవకొండ పట్టణంలో ఇళ్లస్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరుకై అనువైన భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వెలిగొండ, రాయంపల్లి, రేణుమాకులపల్లి, గుంతకల్లు రోడ్డుల్లో భూములను పరిశీలించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూములు ఇవ్వడానికి ఆసక్తిగలవారు తహశీల్దార్‌ను సంప్రదించాలని, లేకున్నా భూసేకరణ పద్ధతి ద్వారా ఇళ్ల స్థలాల కోసం భూములను సేకరించడం జరుగుతుందన్నారు. భూములు ప్రభుత్వానికి ఇచ్చేందుకు యజమానులు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు.

# జూడో క్లస్టర్ ఛాంపియన్‌షిప్‌లో మెరిసిన కానిస్టేబుల్..

## పతకాన్ని ప్రదానం చేసిన జిల్లా ఎస్పీ జగదీష్..



కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ

**అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 13 ప్రభాతవార్త**

భారతీయ సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలలో అనంతపురం జిల్లాపోలీస్ శాఖకు అరుదైన గౌరవం దక్కింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పోలీస్, కేంద్ర సాయుధ బలగాల నుంచి దాదాపు 36 సంస్థలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో అనంతపురం జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రతిభ చాటారు. పుట్లూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పిసి 3894 ఎమ్. వెంకటరమణ "పెంచాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ క్రీడలో, అండర్55 కేజీల కేటగిరీలో రజత పతకం సాధించి సత్తా చాటారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మర్యాద పూర్వకంగా కలిశారు. జూలై 23 నుంచి 30 వరకు హోరాహోరీగా జరిగిన ఈ జాతీయ స్థాయి క్రీడాకూటంలో వెంకటరమణ అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ చేరి రజతాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ శాఖ పేరును నిలబెట్టిన వెంకటరమణను జిల్లా ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది మరియు స్థానిక ప్రజలు విశేషంగా అభినందించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



విద్యార్థిని అమృతతో ఉపాధ్యాయుల దృశ్యం

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 13 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలయందు, ఖిఎ ఖిసెక్షన్ లో పదవ తరగతి చదువుతున్న.ఆర్.అమృత రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపి కైయినది.ఆగస్ట్ 11వతేదిన జిల్లాస్థాయి కబడ్డి పోటీ లలో ఉత్తమప్రతిభ కనపరచి ఆగస్ట్ 24.నుండి 27వరకు నిర్వహించ బోవు కబడ్డీపోటి లకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రధానఉపాద్యాయుడు చంద్రమోళి.ఫిజికల్ డైరెక్టర్‌యస్.కే. హుస్సేన్,యస్ కే ఇబ్రహీమ్. పాఠశాల అధ్యాపక బృందం పేరెంట్స్ విద్యార్థిన్ని అభినందించారు. 1ప్రదానోపాధ్యాయుడు చంద్రమోళి మాట్లాడుతూ అమృత సాధించిన విజయం పాఠశాలకేకాక మండలానికే గర్వకారణం అనిమును ముందు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియ చేసారు. 2ఫిజికల్ డైరెక్టర్ యస్‌కే హుసేన్ మాట్లాడుతూ అమృత కష్టపడి సాధించిన విజయం ఇదని.రాష్ట్ర స్థాయిలో మనపేరు నిలబడుతుందనే నమ్మకం ఉంది.

# పంద్రాగస్టు వేడుకలకు సమిష్టిగా కృషి చేద్దాం..

## - జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 13 ప్రభాతవార్త**



పోలీస్ పెరేడ్ మైదానంలో గౌరవ వందనం రిహార్సల్ దృశ్యం

అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15న ఘనంగా జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు రియల్ టైం ఫుల్ డ్రెస్ పరేడ్ రిహార్సల్ ను జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించారు. ఈ రిహార్సల్స్ లో భాగంగా... ముందుగా గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ను పరిశీలించారు. అనంతరం పంద్రాగస్టు రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత, సౌకర్యాలను సమీక్షించారు. పటిష్ట బందోబస్తు, ఏర్పాట్లతో ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతి ఒక్కరినీ డీఎఫ్ఎండీద్వారా తనిఖీ చేసి పంపాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రారంభం నుండి ముగిసే వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచనలు చేసారు. అనంతరం పోలీసు జాగిలాల ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలి

## అధికారులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం




సమీక్ష సమావేశంలో మంత్రి సవిత

**పెనుకొండ ఆగస్టు 13 ప్రభాతవార్త**

పట్టణములోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రొద్దం మండల ముఖ్య నాయకులు, మండల అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, త్వరలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని అక్కడ ప్రజలు నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశించారు.మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం



విద్యుత్ ఏఈని ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



ఎమ్మెల్యే చొరవతో ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**తనకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో మండలంలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ సమస్య పరిష్కారమైంది. గత కొన్ని రోజుల క్రితం సి.ఆర్.పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లోకేశ్వర్‌రెడ్డి విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశిస్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతో కీలకమైన ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, రోగులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి ఛార్జ్ చేసిన ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బందికి కూడా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐఆర్ క్లెయిమ్‌లు అభ్యంతరాల కోసం ఆగస్టు 30 వరకు స్పెషల్ క్యాంపియన్

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త**

ఎస్ఐఆర్ లో భాగంగా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల కోసం ఆగస్టు 22,23,29, 30 తేదీలలో (శనివారాలు,ఆదివారాలు) ప్రత్యేకప్రచార దినాలు (స్పెషల్ క్యాంపైన్ డేస్)గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు. ఈప్రత్యేకప్రచార రోజుల లో, ప్రతిపోలింగ్‌స్టేషన్ యొక్క బూత్ లెవెల్ ఆఫీసర్, రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్‌లతో కలిసి ఆయా పోలింగ్ స్టేషన్లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు.పోలింగ్ కేంద్రంలో జాబితాలను పరిశీలించడానికి, దరఖాస్తులను స్వీకరించడానికి, దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి,వారి సందేహాలను నివృత్తి చేయడానికి, ముసాయిదా ఓటర్ల జాబితాలు పరిశీలించడానికి (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డబుల్) జాబితాలకు సంబంధించి జాబితాలు డిఎల్‌వో లకు అందుబాటులో ఉంచాలన్నారు. కొత్తవారు ఓటరుగా నమోదు కోసం ఫామ్6 అప్లయి చేయాలి. మార్పులు, చేర్పులకు సంబంధించి ఫామ్8 దరఖాస్తులు చేయవచ్చును. స్పెషల్ క్యాంపైన్ డేస్ పై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెమ్యే బండారు శ్రావణిశ్రీ



సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో యిచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క హామీని నెరవేర్చామని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో రూ.10 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మ ండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, రాష్ట్ర పంచాయితీ రాజ్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, కల్లుమడి ఓబిరెడ్డి, మాసుల్ చంద్రమోహన్, క్లస్టర్-4 ఇన్‌చార్జ్ బండి పరుశురామ్, ముంతా నరేష్, బిసి నాగేంద్ర, ఎంపిడిఓ భాస్కర్, పంచాయితీ రాజ్ డిఈలు కృష్ణ జ్యోతి, లక్ష్మినారాయణ, ఏపిఓ భాగ్యలక్ష్మి, ఉపాధిహామీ సిబ్బంది, కల్లుమడి ఆయకట్టు ఛైర్మన్ ఓబుళరాజు, డీలర్ కంబగిరి, డైరెక్టర్ మల్లికార్జున, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్, జనసేన మధు, జయరాముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.